


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 24 మార్చి 2026 పేజీలు : 04


# భూమి కోసం ఆరాటం..న్యాయం కోసం పోరాటం.!

**- మూడేళ్లుగా భూపోరాటం..40 రోజులుగా న్యాయ పోరాటం. - అడుగడుగునా అడ్డంకులే..అధికారుల తీరు మామూలే**





రాయలచెరువులో ఎస్సీ కుటుంబాలు సాగుచేసుకుంటున్న భూమి , భూమివద్దకే వచ్చి మాజీ ఎంపీపీ భయపెట్టాడని పీజీఆర్ఎస్‌లో ఆధారాలు చూపుతున్న ఎస్సీలు

**యాడికి(తాడిపత్రి), మార్చి23, ప్రభాతవార్త:**

'చట్టానికి కళ్లులేవు తమ్ముడు..న్యాయానికి ఇళ్లులేదు ఎప్పుడూ..ఇక్కడున్నదొక్కడే..కొట్టి బతకడం..దొంగ దొరై తిరగడం..'-అని 45 ఏళ్ల కిందటే సినీ రచయిత గోపి ఆ చిత్రంలో ఎంతో దార్శనికతతో రాశారు. కాలం మారినా..నాగరికత పెరిగినా అది నేటికీ రూపుమార్చుకోక పోవడం బాధాకరం. ఈ పాటకు అద్దం పట్టే సంఘటనలు నవీన సమాజంలో కోకొల్లలుగా చోటు చేసుకుంటున్నప్పటికీ న్యాయం కోసం చట్టం చుట్టూ తిరుగుతున్న కొన్ని దళిత కుటుంబాలకు చెందిన ఓ యువకుడి తపన, పోరాటం ఆసక్తిని రాళ్లగుట్టను గత మూడేళ్లుగా సాగు చేసుకుంటున్నారు. అది అటవీ భూమి అని కొన్నేళ్లు అధికారులు అడ్డంకులు సృష్టించడం, జరిమానాలు విధించడం, పోరాడిన అనంతరం అది వీగిపోవడం విశేషం. అసైన్‌మెంట్ పట్టా కోసం మరికొన్నేళ్లుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతుండటం వారికి పరిపాటిగా మారింది. ఇంతలో ఓ నాయకుడు ఆ భూమి వద్దకు వచ్చి సాగుయత్నాలను అడ్డుకొని బెదిరింపులకు పాల్పడటం, మరో చోటా నాయకుడు ఈ దళితులకు పట్టాలిస్తే తమ పశువులకు మేత కష్టమవుతుందని స్థానికులతో సంతకాలు సేకరించి అడ్డంకులు సృష్టించడం వారికి మరిన్ని మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య అక్కడికి వచ్చి దౌర్జన్యానికి దిగాడు. తహసీల్దార్ మౌఖికంగా అనుమతిచ్చారని, రానున్న కాలంలో పట్టాలివ్వడానికి చర్యలు తీసుకుంటామని మేము బదులిచ్చినా కించపరుస్తూ మాట్లాడాడు. మీకెందుకురా భూములు, మీకు సాగు చేసుకోమన్న నా కొడుకు ఎవరు..వాడికి ఫోన్‌చేసి ఇవ్వుఅంటూ భయాం దోళనకు గురిచేశాడు. అతను మేము సాగు చేసుకుంటున్న భూమి వద్దకు వచ్చి తిడుతున్న ఫోటోలు..తిరిగి వెళుతున్న ఫోటోలు సేకరించి బాధితులమంతా కలసి పీజీఆర్ఎస్‌లో పలువురు అధికారులకు సాక్ష్యాలుగా చూపించినా చర్యలు శూన్యం. యాడికి పోలీసులకు ఫిర్యాదు చేశాను. చివరికి జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. ఇంతగా పోరాడుతున్నా మాజీ ఎంపీపీ మీద కనీసం కేసు నమోదు చేయడం లేదు. అయినా భూమి కోసం, కేసు కోసం మా పోరాటం ఆగదు.










యాడికి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత ఎస్సీ యువకుడు, తాడిపత్రి ఎస్‌డీపీవోకు సంఘటన జరిగిన తీరును వివరిస్తున్న బాధితుడు కిశోర్,ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధితుడు, డీఐజీ కార్యాలయంలో వినతి పత్రమిచ్చిన బాధిత యువకుడు కిశోర్

కలిగిస్తోంది. యాడికి మండలం రాయలచెరువుకు చెందిన తమ అయిదు కుటుంబాలు సాగు చేసుకుంటున్న రాళ్లగుట్టలో హక్కులు కల్పించమని ఒక వైపు పోరాడుతూనే..మరో వైపు నాయకుల దౌర్జన్యాలను అరికట్టాలని, కించపరుస్తూ మాట్లాడిన ఓ మాజీ ప్రజా ప్రతినిధిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఓ ఎస్సీ యువకుడు ఎక్కని పోలీసు గడప లేదు. స్థానిక పోలీసు స్టేషన్‌తో పాటు ఎస్‌డీపీవో అయిన ఏఎస్పీ, ఎస్పీ, డీఐజీ, చివరికి జాతీయ ఎస్సీ కమిషన్‌ను కూడా ఆశ్రయించాల్సి వచ్చిందంటే సామాన్యులకు చట్టం ఏ స్థాయిలో అండగా నిలుస్తోందో ఇట్టే అర్థమవుతోంది. మూడేళ్లుగా భుక్తినిచ్చే భూమి కోసం..భద్రతనిచ్చే చట్టం కోసం వారు పోరాడుతున్న తీరును చూస్తే ఎవరికైనా ఆవేదన కలగక మానదు.

**- అడ్డంకుల సేద్యం..అధికారుల చోద్యం..**

యాడికి మండలం రాయలచెరువులోని 727,728 సర్వే నంబర్లలోని 9.61 ఎకరాల్లోని కష్టాలను తెచ్చిపెట్టింది. ఈ కష్టాల నడుమనే సాగు ప్రయత్నాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాము సాగు చేసుకుంటున్న రాళ్లగుట్ట పక్కనే ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా వందలాది టిప్పర్ల గ్రావెల్‌ను ఫ్యాక్టరీల నిర్మాణానికి, వెంచర్ల ఏర్పాటుకు నాయకులు తరలిస్తున్నా స్పందించని అధికారులు తమపై మాత్రం పక్షపాతం చూపడం వారికే చెల్లిందని బాధిత ఎస్సీ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మేము చేస్తున్న ఈ అడ్డంకుల సేద్యంపై దృష్టి సారించి న్యాయం చేయమని పీజీఆర్ఎస్‌ను ఆశ్రయించినా అధికారులు చోద్యం మానడం లేదని వారు వాపోతున్నారు.

**- కించపరిచారన్నా..కనికరం చూపడం లేదు..!-కిశోర్, బాధిత ఎస్సీ యువకుడు, రాయలచెరువు.**

గత నెల 14న మేము ఎప్పటిలాగే సర్వే నంబరు 728లో సాగు పనులు చేసుకుంటుండగా చర్యలు లేకపోవడంతో ఎస్పీని కలిసి విన్నవించాను. ఆయన కింది స్థాయి అధికారులకు రాస్తే కూడా చర్యలు లేవు. చేసేది లేక డీఐజీని కలసి మొరపెట్టుకున్నాను. 40 రోజులు దాటినా మాజీ ఎంపీపీ రంగయ్య మీద కేసు నమోదు చేయడానికి పోలీసులు మీనమేషాలు లెక్కించడం బాధ కలిగించింది. మమ్మల్ని తమ వద్దకు పిలిపించి ఫోటోలు తీసుకొని మా ప్రమేయం లేకుండా ఫిర్యాదును మూసేయాలని చూసే పోలీసు అధికారులే తప్పు మాకు న్యాయం చేద్దామనే చర్యలు తీసుకునే వారే లేకుండా పోయారు. మాజీ ఎంపీపీ మమ్మల్ని కించపరుస్తూ మాట్లాడిన సందర్భంలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వ్యక్తితో పాటు నా మీద కూడా కౌంటర్ కేసు పెట్టేందుకు పోలీసులు ఆసక్తి చూపడం విడ్డూరం. నేను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయమని ఫిర్యాదు చేయగా కనీసం విచారణ చేపట్టి వాస్తవాలు, అవాస్తవాలు వెలికి తీసే ప్రయత్నం కూడా చేయకపోవడంతో

# ఉరవకొండలో మగ్గంపై నేసిన పట్టుచీరకు జాతీయ స్థాయిలో గుర్తింపు..!

- ఆయోధ్య రామమందిరంలో జరిగిన పూజకు ఉరవకొండలో నేసిన పట్టుచీరను ధరించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న చేసిన రాష్ట్ర చేనేత జౌళీశాఖ కమీషనర్ రేఖారాణి
- రాష్ట్రపతి ధరించడంతో ఉరవకొండలో నేసిన బార్డర్ విత్ టెంపుల్ కుట్టు పట్టుచీర జాతీయ గుర్తింపు







అయోధ్య మందిరంలో రామయంత్ర ఫలక ఆవిష్కరణలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఉరవకొండలో నేసిన పట్టుచీరను ధరించి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు చీరను అందిసున్న చేనేత జౌళీశాఖ రాష్ట్ర కమీషనర్ రేఖారాణి , రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ కట్టుకున్న ఉరవకొండలో నేసిన బార్డర్ విత్ టెంపుల్ కుట్టు పట్టుచీర

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**

పట్టణంలో చేనేతమగ్గంపై నేసిన బార్డర్ విత్ టెంపుల్ కుట్టు పట్టుచీరకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈనెల 19వతేదీన ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య రామమందిరంలో జరిగిన రామయంత్ర ఫలకం ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఉరవకొండలో నేసిన చీరను ధరించి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో ఉరవకొండకు ఈ గుర్తింపు లభించింది. ఈ విషయాన్ని రాష్ట్రపతికు చీరను బహుకరించిన రాష్ట్ర చేనేత జౌళీశాఖ కమీషనర్ రేఖారాణి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడంతో ఉరవకొండ పేరు జాతీయ స్థాయిలో మారుమ్రోగుతోంది.

వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత జౌళీశాఖ గతఏడాది మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని చేనేత సంఘాలకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా మడిసరుకులను అడ్వాన్స్ రూపంలో నగదును అందజేసి రెండు నెలల గడువులోగా పట్టుచీరలునేసిఅందించాలని సూచించింది. ఈ క్రమంలో ఉరవకొండలోని నవదుర్గ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘానికికూడా ముడిసరుకులు, నగదు అందించగా సంఘం అధ్యక్షులు కారుపోతుల రమేష్ బాబు, ఉపాధ్యక్షులు పుల్లా హరిప్రసాద్ ఆధ్వర్యంలో చేనేత జౌళీశాఖ ఎంపిక చేసిన ఎస్‌హెచ్‌జీ సభ్యులైన సంఘంసభ్యులుకారుపోతుల శా య్మల,



రాష్ట్రపతి ధరించిన చీరను నేసిన ఉరవకొండలోని నవదుర్గ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్మికులు

పుల్లా ధనలక్ష్మి, పుల్లా తులసి, ఎర్రా పావని, కారుపోతుల వేదావతి చేనేత మగ్గంపై 4.5 లక్షల రూపాయలు విలువైన 30 పట్టుచీరలు నేసి జిల్లా చేనేత జౌళీశాఖ అధికారులకు చేర్చగా వారు రాష్ట్ర అధికారులకు పంపించారు. ఈక్రమంలో శీతాకాల విడిదికుగాను గతడిసెంబర్ నెలలో హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు రాష్ట్ర చేనేత జౌళీశాఖ కమీషనర్ రేఖారాణి మర్యాదపూర్వకంగా కలిసి ఉరవకొండలో నేసిన పట్టుచీరను బహుకరించారు. ఈనెల 19వ తేదీన ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య రామమంది రంలో జరిగిన రామయంత్ర ఫలక ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఉరవకొండలో చేనేత మగ్గంపైనేసిన బార్డర్‌విత్ టెంపుల్‌కుట్టు పట్టుచీరను ధరించి హాజరు కావడంతో ఈ విషయాన్ని రాష్ట్ర చేనేతజౌళీశాఖకమీషనర్ రేఖారాణి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడంతో ఉరవకొండ పేరు నేడు దేశ వ్యాప్తంగా మారు మ్రోగుతోంది.

**ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని కొత్త డీజైన్లతో చీరల ఉత్పత్తి:**

ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తే మరిన్ని కొత్త డిజైన్లతో చీరలను ఉత్పత్తి చేస్తామని నవదుర్గ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం అధ్యక్షులు కారుపోతుల రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు పుల్లా హరిప్రసాద్ చెప్పారు. వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ సంఘంలో 52 మంది సభ్యులున్నారని వారికి చేతినిండా పని కల్పించడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడంతోపాటు ముడి సరుకులు అందించి ఆర్డర్లు ఇస్తే మెరుగైన డిజైన్లతో చీరలు ఉత్పత్తి చేసి అందిస్తామన్నారు. ప్రస్తుతం సంఘం సభ్యులకు పని లేకపోవడంతో మాస్టర్ వీవర్ల వద్ద పని చేసుకోవాల్సి వస్తోందన్నారు. తమకు చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై కూడా అవగాహన ఉందన్నారు. చేనేత మగ్గాలపై టెంపుల్ కుట్టు, చెక్స్, బార్డర్ లెస్, బార్డర్ అప్ బుట్టాలు తదితర చీరలు ఉత్పత్తి చేస్తామన్నారు. తమ సంఘంలో ప్రస్తుతం షేర్ క్యాపిటల్ లేనందున కొత్త కొత్త రకాల చీరల ఉత్పత్తికు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. తమ సంఘంలో ఉత్పత్తి అయిన చీరను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ధరించడం దేశ వ్యాప్తంగా గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# పైప్డ్ గ్యాస్ ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



థింక్ గ్యాస్ ప్రతినిధులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జె సి భరద్వాజ్

**శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి**

హిందూపూర్, పుట్టపర్తి పట్టణాల్లో గృహ అవసరాల నిమిత్తం పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉందనీ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సిలిండర్లతో పోలిస్తే ఇది తక్కువధరకే లభిస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు థింక్ గ్యాస్ట్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్యాస్ సరఫరాపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటళ్లలో వాడటం నిషిద్ధం. జిల్లాలో సరిపడా గ్యాస్‌నిల్వలు ఉన్నందున ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తర లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు గ్యాస్‌ఏజెన్సీల వద్దకు వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారానే బుక్ చేసుకోవాలని, హోమ్ డెలివరీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా, థింక్ గ్యాస్ కనెక్షన్ పొందాలనుకునే వినియోగదా రులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఆసక్తి గల వారుము ందుగా సంస్థ యొక్క అధికారిక వెబ్సైటు ద్వారా గానీ లేదా టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా గానీ తమ పేర్లను నమోదు చేసుకో వాల్సి ఉంటుంది .వెబ్సై ట్: www.think-gas. com టోల్ ఫ్రీ నంబర్లు 180030000046, 1800 2021999 వినియోగదారులు, హోటల్ నిర్వాహకులు ఈ సూచనలను గమ నించి, త్వరితగతిన తమ కనెక్షన్ల కోసం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మ ంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి, థింక్ గ్యాస్ట్ ప్రతి నిధులూ పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ రీఓపెన్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ మార్చి 23 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక , రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇం దులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరి ంచారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయిం ట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామ కృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, పద్మావతి ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 417 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల రీఓపెన్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రీఓపెన్ గ్రీవెన్స్ కి సంబంధించి మెప్మా, అటవీశాఖ, పశుసంవర్ధక



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

శాఖ, ఆర్డబ్ల్యూఎస్, వాటర్‌రిసోర్స్, ఏపీఎస్పీడీసీఎల్, సర్వే శాఖ, పబ్లిక్ హెల్త్, పంచాయతీ రాజ్, తదితరశాఖల పరిధిలో ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని, వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకో వాలన్నారు. ఆయా శాఖల హెచ్వోడీలు రీఓపెన్ గ్రీవెన్స్ పరిష్కారం కోసం కొంత సమయం కేటాయించి వాటిని పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, రీఓపెన్ గ్రీవెన్స్ ని తగ్గించాలని, త్వరితగతిన రీఓపెన్ గ్రీవెన్స్ని పెండింగ్ లేకుండా పరిష్కరించా లన్నారు. రీఓపెన్ గ్రీవెన్స్ పై మానిటర్ చేయడం లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ రీఓపెన్ గ్రీవెన్స్ పెండింగ్ ఉండడానికి వీలులేదన్నారు. అర్జీలను పెండింగ్ ఉంచకుండా గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సిఈఓ శివశం కర్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపి ఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, డిఆర్డిఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, హౌసింగ్ పిడి శైలజ, ఐసీడీఎస్ పిడి శ్రీదేవి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు ప్రపంచ శాంతికి ముప్పు

**- ట్రంపు ఇతర దేశాల్లో ఎక్కువ జోక్యం చేసుకుంటున్నారు - ఇరాన్ పై దాడిని భారత ప్రభుత్వం గండించకపోవడం దారుణం - సిపిఐ జాతీయ కార్యదర్శి కే.రామకృష్ణ ధ్వజం**

**అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్తబ్యూరో**

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు ప్రపంచాన్ని యుద్ధ ముప్పులోకి నెట్టుతున్నాయని, వాటిని తీవ్రంగా ఖండించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. అమెరికా ప్రెసిడెంట్‌గా ట్రంప్ వచ్చాక ఇతర దేశాల్లో జోక్యం చేసుకోవడం ఎక్కువైందని, అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులు చేస్తున్న భారత్ ప్రభుత్వం ఖండించకపోవడం దారుణమని అన్నారు. అనంతపురం నగరంలోని ఎన్జీవో హోంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి-యుద్ధోన్మాదం, సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి" అనే అంశంపై సోమవారం జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా, డి.జగదీష్, సి.జాఫర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ జీ, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ..మార్చి 23న భగత్ సింగ్, రాజగురు వర్ధంతిని కేవలం స్మరణ దినంగా కాకుండా, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి సంకల్ప దినంగా మార్చాలని కె.రామకృష్ణ సూచించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రాణత్యాగం



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా సామ్రాజ్యవాదం ప్రమాదకర ధోరణులు పెరుగుతున్నాయని, ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ పాలనలో ఇతర దేశాలపై జోక్యం అధికమైందని విమర్శించారు. వెనిజులా, క్యూబా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించడం, ఇరాన్‌పై ఇజ్రాయిల్‌తో కలిసి దాడులు జరపడం వంటి చర్యలు అంతర్జాతీయ శాంతికి ముప్పుగా మారాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ఇరాన్‌పై జరుగుతున్న దాడులు తీవ్రరూపం దాల్చి, ప్రపంచాన్ని మరో యుద్ధ వాతావరణంలోకి నెడుతున్నాయని హెచ్చరించారు. అమెరికా ప్రజల్లోనే యుద్ధ వ్యతిరేక స్వరం పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వాలు యుద్ధాన్ని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. క్యూబాపై అమలు చేస్తున్న ఆర్థిక దిగ్బంధనం కారణంగా అక్కడ ప్రజలు ఔషధాలు, ఆహారం, ఇంధనం కొరతతో బాధపడుతున్నారని, కరోనా సమయంలో ప్రపంచానికి వైద్య సహాయం అందించిన క్యూబాను ఇబ్బందులకు గురిచేయడం మానవత్వానికి విరుద్ధమని అన్నారు. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం ఈ దాడులను ఖండించడంలో విఫలమవడం దురదృష్టకరమని విమర్శించారు. శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, బికెశవరెడ్డి, పి.రామకృష్ణ, టి.నారాయణస్వామి, ఎ.పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతు రాయుడు, ఈ. కుళ్లాయిస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేస్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ పదవికి పొగ పెడుతున్నది ఎవరు

**- ఆరేళ్ల పదవి జీవో తెరపైకి తెచ్చింది వారేనా..?**

**అనంతపురం సిటీ, మార్చి 23 ప్రభాతవార్త**

జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్న కృష్ణయ్య పదవికి పొగపెడుతున్నది ఎవరన్న చర్చ సర్వత్రా జరుగుతోంది. జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్‌గా కృష్ణయ్య 2024 జులైలో బాధ్యతలు చేపట్టారు. గతంలో సైతం ఆయన రిజిస్ట్రార్‌గా పని చేశారు. ఒకటిన్నర సంవత్సరం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్‌గా, నాలుగున్నర సంవత్సరంపైగా రెగ్యులర్ రిజిస్ట్రార్‌గా ఆయన పని చేస్తున్నారు. అయితే రిజిస్ట్రార్ పదవికి ఆరేళ్లు మాత్రమే కొనసాగాలన్న జీవో ఉండటంతో ఇటీవల కొందరు ఆయనను తొలగించాలని ఫిర్యాదులను చేస్తున్నారు. అయితే రెగ్యులర్‌రిజిస్ట్రార్‌గా ఆరేళ్ల ఇన్‌చార్జ్ పదవితో కలసి ఆరేళ్ల అన్నది స్పష్టత లేకపోవడంతో ఆరేళ్ల జీవోపై సందిగ్ధత ఏర్పడింది. అయితే రిజిస్ట్రార్‌గా కృష్ణయ్యను తొలగిస్తే తమకు అవకాశం లభిస్తుందన్న ఆశావహులు తెరవెనుక ఆయనపై




ఫిర్యాదులను చేయిస్తున్నారన్న ప్రచారం జెఎన్‌టియుఏ వర్గాల్లో జోరుగా సాగుతోంది. రిజిస్ట్రార్‌గా కృష్ణయ్య సమర్థవంతంగా పని చేస్తుండటమే కాకుండా, నిబద్ధతతో పని చేస్తుండటంతో ఉన్నతాధికారులు సైతం ఆయన పనితీరుపట్ల సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రార్‌గా కృష్ణయ్య కొనసాగితే తమకు అవకాశం రాదన్న భావంతో రిజిస్ట్రార్ రేసులో ఉన్న ఆశా వహులు ఆరేళ్ల జీవోను సాకుగా చూపి ఆయనను తొలగించే విధంగా కుట్ర చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. అయినా రిజిస్ట్రార్ కృష్ణయ్య పట్టించుకోకుండా తన పనితీరే తమకు ప్రామాణికం అన్న రీతిలో తన పని చేసుకుపోతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఆరేళ్ల జీవోని సాకుగా చూపి తాము రిజిస్ట్రార్ కుర్చీలో కూర్చోవాలని ఆశిస్తున్న ఆశావహుల ప్రయత్నాలు ఎంత వరకు సఫలం కాగలవన్నది వేచి చూడాల్సిందే.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో.. 6 చలివేంద్రాలు ప్రారంభం




చలివేంద్రం ప్రారంభిస్తున్న కమిషనర్

**హిందూపురం మార్చి 23 ప్రభాతవార్త**

వేసవికాలం నందు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు హిందూపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆరు ప్రధాన సర్కిల్స్ లలో చలివేంద్రాలను కమిషనర్ మల్లికార్జున సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల వివిధ పనుల నిమిత్తం పట్టణంలో వస్తూఉంటారని వారిదాహార్తి తీర్చడం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద, రహమత్పూర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, చిన్న మార్కెట్, బిపిఎల్ షోరూం, ఆర్టీసీ బస్టాండ్, ముందు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, చలివేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఫిల్టర్ వాటర్ ను అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఎమ్.ఈ. దస్తగిరి, మునిసిపల్ ఏ.ఈ. జనార్ధన్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిప్పర్‌ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

**హిందూపురం టౌన్ మార్చి 23 ప్రభాతవార్త**



మృతి చెందిన జావిద్

స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్నాథ్ సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పట్టణంలోని హస్నాబాద్ చెందిన మెకానిక్ జావిద్(34) ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో బి ఎస్ టి పెట్రోల్ బంక్ లో బైకుకు పెట్రోల్ పోయించి రోడ్డులోకి రాగా అటువైపుగా వస్తున్న సిమెంట్ కాంక్రీట్ కలిపే టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో లారీ చక్రాలు జావిద్ తలపై పోవడంతో అక్కడికక్కడే అతను దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ దినసరి మార్కెట్ వేలంపాట వాయిదా

**రాయదుర్గం మార్చి 23 ప్రభాతవార్త**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మార్కెట్ దినసరి వేలం పాట వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు సోమవారం నిర్వహించిన వేలంపాటలో 2 వర్గాలు గొడవ పడడంతో వాయిదా వేసినట్టు తెలిపారు తదుపరి వేలంపాట బుధవారం అనగా 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు పై తోట అంజి బిజెపి నాకు నాయకుడు జకాత్ కృష్ణ మధ్య వేలంపాట జరిగింది. అయితే పైతోట అంజి జకాత్ కృష్ణకు నచ్చిచెప్పిన వినకపోవడంతో ఇరువర్గాల మధ్య గొడవ చేసుకోవడంతో కమిషనర్ వాయిదా వాయిదా వేశారు సీఐ జయనక ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి

**డి.హిరెహాళ్ మార్చి 23 ప్రభాతవార్త**

గ్రామప్రజలు, ముఖ్యంగ యువత సైబర్ నేరాలపట్ల అప్రవత్తంగా ఉంటు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్.ఐ. గురుప్రసాద్‌రెడ్డి అవగాహన కల్పించారు. సోమవారం రాత్రి డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం గ్రామంలో ఎస్.ఐ. తన సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి ప్రమాదాలు, చోరీలు, నేరాలు, తదితర అంశాలపై వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మోటార్ సైకిల్ వాహనదారులు విధిగ హెల్మెట్ ధరించాలని ఎస్.ఐ. తెలిపారు. సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉంటు నేరాలకు పాల్పడే వారి నుండి ఎవరు మోసపోవద్దని, ప్రజలు ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకోవద్దన్నారు. ఒకవేళ సైబర్ క్రైమ్ బాధితులు అయినట్లయితే వెంటనే 1930 నెంబర్ కు సమాచారం చేరవేయాలని ఆయన చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అపరిచిత వ్యక్తులు గ్రామంలో సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై ప్రజలకు సూచించారు.

## 25న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

**-కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ**



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీన బుధవారం కళాశాల జవహర్ నాలెడ్జ్ కేంద్రం (జేకేసీ), ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ మెడికల్ రిటైల్ సంస్థ మెడ్‌ప్లస్ సహకారంతో ఉద్యోగ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ సోమవారం తెలిపారు. ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మెడ్‌ప్లస్ సంస్థ ఫార్మసిస్టు, ఫార్మసీ ఎయిడ్, కస్టమర్ సర్వీస్ అసోసియేట్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనుందన్నారు. ఫార్మసిస్టు ఉద్యోగానికి డి/బి ఫార్మసీ (పీసీఐ సర్టిఫికేట్ తప్పనిసరి), 5 సంవత్సరాలు అనుభవం ఉండాలని, వేతనం 25,000 రూపాయల నుండి 30,000 రూపాయలు ఉంటుందన్నారు. ఫార్మసీ ఎయిడ్ ఉద్యోగానికి ఎస్ఎస్‌సీ/ఇంటర్/డిగ్రీ చదివిన 2 నుంచి 8 సంవత్సరాలు అనుభవం ఉండాలని, వేతనం 18,885 రూపాయల నుండి 22,000 రూపాయల వరకు ఉంటుందన్నారు. కస్టమర్ సర్వీస్ అసోసియేట్ ఉద్యోగానికి ఎస్ఎస్‌సీ/ఇంటర్ చదివిన, అనుభవం ఉన్నవారితోపాటు కొత్తవారికి కూడా అవకాశం ఉంటుందని, వేతనం 17,586 రూపాయలు ఉంటుందని వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యూటీ, ఉచిత వసతి, ప్రమాద బీమా తదితర ప్రయోజనాలు కల్పించబడుతాయని బెంగళూరులో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అసక్తిగల అభ్యర్థులు ఇతర వివరాలకు 98664 17491కు సంప్రదించాలన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలు, రెజ్యూమ్‌తో ఉద్యోగ మేళాకు హాజరు కావాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ వివరించారు.

## ప్రయాణీకుని వద్ద నగదు చోరీ

**గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త**

గుత్తి ఆర్టీసి బస్టాండ్‌లో సోమవారం నంద్యాల జిల్లా బనగానపల్లికి చెందిన మహేష్ అనే ప్రయాణీకుని వద్ద నగదు చోరీ అయింది. ఆయన గుంతకల్లు నుండి గుత్తికి వచ్చి బనగానపల్లికి వెళ్లే సమయంలో గుర్తు తెలియని అగంతకుడు వెనుక జేబులో ఉన్న పర్సును అపహరించాడు. అందులో దాదాపు పదివేల రూపాయల నగదు ఉందని బాధితుడు వాపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు బస్టాండ్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు సీసీ కెమెరాలను పరిశీలించారు.

## అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు... ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం మార్చి 23 ప్రభాతవార్త**



అంబేద్కర్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలు శ్రీనివాసులు పేర్కొన్నారు సోమవారం రాయదుర్గం మండలం జుంజురాంపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు చిన్ని కృష్ణ మధ్యాహ్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో వ్యక్తి మృతి



రాఘవేంద్ర చారి (ఫైల్ ఫోటో)

**కంబదూరు, మార్చి 23, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రానికి చెందిన కంసల రాఘవేంద్ర చారి (60) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా ఈ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో చికిత్స చేయించేందుకు ప్రయత్నించగా, దాదాపు రూ.6 లక్షలకుపైగా అప్పులు చేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆయన ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో చివరికి కన్నుమూశారు. మృతుని మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రాఘవేంద్ర చారికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలి




**కణేకల్,మార్చి 23 ప్రభాతవార్త:**

విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కణేకల్ పట్టణంలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో సోమవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. పీడీఎస్యూవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పీ డీఎస్యూఅనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం అనేక మంది యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వంటి మహానుభావులు అగ్రగణ్యులని అన్నారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురు విప్లవ వీరులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దేశ విముక్తి కోసం ఎన్ని సార్లైనా ఉరితాళ్లను పూలమాలలుగా స్వీకరిస్తానని భగత్ సింగ్ ప్రకటించిన ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని చెప్పారు. భగత్ సింగ్ మార్క్సిజం భావజాలాన్ని అవలంబించి, శ్రామిక వర్గ విప్లవం ద్వారానే నిజమైన స్వాతంత్రం సాధ్యమని పేర్కొన్నారని తెలిపారు. సమానత్వం, దోపిడీ లేని సమాజం నిర్మాణమే ఆయన లక్ష్యమని వివరించారు. విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూనాయకులు సురేష్, పవన్, వనిచంద్ర, వంశీ, ఆనంద్, శశి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**-వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి**



కార్యక్రమంలో మాట్లాడుతున్న నైరుతిరెడ్డి

**గుంతకల్లు, మార్చి 23 ప్రభాతవార్త**

రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి పేర్కొన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఈదురు గాలులు, అకాల వర్షాలకు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రధాన పంటలైన మామిడి, అరటి, మొక్కజొన్న, చీని, వరి, మిరప, టమోటా, తదితర పంటలకు పెట్టుబడులు కూడా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నష్టపోయిన రైతులకు కేవలం 15 రోజుల్లోనే ఆదుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుమునుపు మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ క్యాంపు కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు, మండల, పట్టణ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రంగనాయకులు, యూత్ వింగ్ అధ్యక్షులు అబ్దుల్‌బాసీద్, నాయకులు పవన్, హనుమంతు, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన, సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం ..

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**

**శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో పారదర్శకమైనపరిపాలన, ప్రజల సమస్యలపై తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యమని జిల్లాకలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టబోయే జనగణన ప్రక్రియలో ఖచ్చితమైన డేటా సేకరించాలని, అధికారులు సమన్వయంతో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భూగర్భజలాల సంరక్షణకోసం వాల్టా చట్టాన్ని కఠినంగా అమలుచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన వినతులను ప్రాధాన్యతక్రమంలో వేగంగాపరిష్కరించాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ సక్రమంగా జరగాలని, అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ , డీఆర్ఓ విజయసారధి, ఆర్డీఓలూ సువర్ణ, వివిఎస్. శర్మ, ఆనంద్, తహసీల్దార్లు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలు మంజూరు చేయండి

**తహసిల్దార్ కు సిపిఎం నాయకులు వినతి**



తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

**పెనుకొండ మార్చి 23 ప్రభాతవార్త**

సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో 668సర్వేనంబర్‌లో ఇల్లులేని నిరుపేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని స్థానిక తహసిల్దార్ స్వాతికి సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. 668సర్వే నంబర్ లో ఇంటి పట్టాలు ఇవ్వాలని గత మూడు సంవత్సరముల నుండి వినతి పత్రాలు ఇస్తున్నామని సిపిఎం నాయకులు తెలిపారు. తహసిల్దార్ వెంటనే స్పందించి 668 సర్వేనెంబర్ మీద కోర్టులో కేసు నడుస్తుంది అని తెలిపారు. విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేస్తాను, అర్హులైన లబ్ధిదారులు అందరూ గృహ నిర్మాణ సంస్థ లో అందరు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ ఫోటో తీసుకొని వెంటనే ఆన్లైన్‌చేసుకోండి అని తాసిల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లాకమిటీసభ్యులు హరిమాట్లాడుతూ వెంటనే పట్టాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తున్నామని తెలిపారు. సిపిఎంనాయకులు గంగాధర్ మాట్లాడుతూ సర్వే నంబర్ 668 లో 217 మంది ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు వారందరికీ పట్టాలి ఇవ్వాలి సర్వే నంబర్ 668 ప్రభుత్వ భూమి దాని విస్తీర్ణం ఐదు ఎకరాలు కలిగి ఉంది, గతంలో ఈ భూమిపై కోర్టులో కేసు కూడా వేయడం జరిగింది దాని తర్వాత కంటెంట్ కోర్టు కూడా వెళ్లడం జరిగింది14 మంది అధికారులకు హైకోర్టు నోటీసులు ఇవ్వడం జరిగింది ఈ విషయం సబ్ కలెక్టర్ కలెక్టర్ మినిస్టర్ కి తెలియజేయడం జరిగింది. అయితే ఇంతవరకు పట్టించుకున్న పాపానా పోలేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అమాలి జిల్లా నాయకులు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్రాముడు, నారాయణ, కార్పెంటర్ యూనియన్ నాయకులు నరసింహులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో బాధితురాలు రిమాండ్ కు తరలింపు.

**ఫిర్యాదు చేసిన 24 గంటల్లో సొమ్మును రికవరీ చేయించిన పోలీసులు**

**కొత్తచెరువు మార్చి 23 ప్రభాతవార్త**

బంగారు వెండి నగదు చోరీ జరిగిన 24 గంటల్లోనే చోరీ సొమ్ము ను రికవరీ చేసి, చోరీ కి పాల్పడిన వ్యక్తిని రిమాండ్ తరలించడం జరిగిందని సీఐ జిఎయం శంకర్ తెలిపారు కొత్తచెరువు మండల కేంద్రంలోని దర్గా వీధిలో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు బంగారు , వెండి, నగదు ను దొంగలించడం జరిగింది ఈ మేరకు జాలప్ప గారి శ్రీనివాసులు వయసు 49 సంవత్సరాలు తండ్రి లేట్ జి వెంకట్ రాముడు దుర్గా స్ట్రీట్ డోర్ నెంబర్ 1 306 నివాసం ఉంటున్నారు తన ఇంటిలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు రెండు తులాల బంగారు, నాలుగు తులాలు వెండి, 50వేల రూపాయలు నగదు దొంగలించడం జరిగిందని కొత్తచెరువు పోలీస్ స్టేషన్ లో సిఐ జిఎం శంకర్ కు ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా దర్యాప్తులో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తనిఖీల్లో ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా జాగిలాల ఆధారంగా ఫిర్యాదు ఇంటి పక్కన నివాసముంటున్న పూలేటిపల్లి మైమున్ బి వయసు 42 సంవత్సరాలు భర్త లేట్ పులేటిపల్లి మహబూబ్ సాబ్ పాల్పడిందని రాబడిన టెక్నికల్ ఆధారాల ద్వారా ఆమెను సోమవారం సాయంత్రం 5 గంటలకు అరెస్టు చేసి అనంతరం రిమాండ్ పంపడం జరిగింది.

## 31 తేదీలోగా పశువులకు గాలికుంటు టీకాలు వేయించండి

**కనగానపల్లి మార్చి 23 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పశు వైద్య కార్యాలయం నందు సోమవారం పశువైద్యాధికారి డా" సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీలోగా పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని రైతులకు ఆయన తెలిపారు. పాడి ఆవులు, ఎద్దులు, మూడు నెలల పైన వయసున్న దూడలకు ఈ టీకాలను వేయించాలని రైతులను ఆయన కోరారు.

## సత్వరమే న్యాయం జరిగేలా చూడండి

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**పుట్టపర్తి, మార్చి 23, ప్రభాతవార్త**

ఎంతో నమ్మకంతో పి జి ఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందే ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లాఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలలనుంచి వచ్చినఫిర్యాదుదారులనుండి 50అర్జీలను స్వీకరించారు. కుటుంబకలహాలు, మోసాలు, భూఆస్థివివాదాలు, నకిలీపత్రాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతరసమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగాఎస్పీకి విన్నవించుకున్నారు. బాధితుల యొక్క సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, డిటిఆర్‌బి సిఐ లక్ష్మీకాంత్ రెడ్డి , ఎయిర్పోర్ట్ సి ఐ బొజ్జప్ప ,లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగిన పోలీస్ బదిలీల ప్రక్రియ

**పుట్టపర్తి, మార్చి 23, ప్రభాతవార్త** : జిల్లాలో ఒకే పోలీస్‌స్టేషన్‌లో ఐదేళ్లకు పైగా సేవలందించిన ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్ల కు ,మహిళ కానిస్టేబుల్ లకు రెండవ రోజు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బదిలీల ప్రక్రియను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేపట్టారు. కౌన్సెలింగ్‌లో 20, మంది ఏఎస్ఐలు, 48 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 3 ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ల తో పాటు 27 ,మంది మహిళ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న పోలీస్‌స్టేషన్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పష్టంగా వివరించి, వారికి కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు చేశారు. పోలీసు శాఖలో ప్రతి ఒక్కరు బాధ్యతతో, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు , ఏవో వేణుగోపాల్, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్ ప్రసాద్,వీరన్న సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలిండియా గేట్ పరీక్షలో 111వ ర్యాంక్

**- ఈ ర్యాంక్‌తో ఇస్రోలో ఉద్యోగం గ్యారెంటీ**

**- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, తల్లిదండ్రులు**

**అగళి, మార్చి 23 ప్రభాతవార్త**



గేట్‌లో సత్తా చాటిన కామన్న కార్తిక్

శ్రీ సత్యసాయి జిల్లాలో మారుమూల విసిరేసినట్లు ఉండే కోడిపల్లి గ్రామంలో ఒక రైతు కుటుంబంలో కామన్న కార్తిక్ జన్మించాడు. కామన్న కార్తిక్ కష్టపడి చదివి కర్ణాటక రాష్ట్రం చిక్కబళ్లాపుర కళాశాలలో ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేశాడు. ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఆల్ ఇండియా గేట్ పరీక్షలో 111వ ర్యాంక్ సాధించడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది. గేట్‌లో సత్తా చాటిన కామన్న కార్తిక్ ఇస్రోలో ఉద్యోగం సంపాదించి తాను పుట్టిన ఊరికి ఏదైనా చేయాలనే తలంపుతో ఉన్నారు. తమ కుమారుడు గేట్‌లో మంచి ర్యాంకు సాధించినందుకు ఎంపిపి రేణుకా కామరాజు హర్షం వ్యక్తం చేశాడు.

## ఏప్రిల్ 4 నుంచి ఉరవకొండలో పాలిసెట్-2026 ఉచిత శిక్షణ

**-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ**

**ఉరవకొండ, మార్చి 23 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కమీషనర్ డాక్టర్ నారాయణగుప్త, ఎస్‌బీటీఈటీ సెక్రెటరీ ఉత్తర్వుల మేరకు 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏప్రిల్ 4వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాలిసెట్-2026 ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ తెలిపారు. సోమవారం కళాశాల వివిధ విభాగాల శాఖాధిపతులు డా॥సులోచన, డా॥నిత్య లావణ్యలతో కలిసి ప్రిన్సిపాల్ స్థానిక విలేఖరులతో మాట్లాడారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఇస్తామన్నారు. అభయ, నిస్వార్థ ఫౌండేషన్లచే విద్యార్థులకు మధ్యాన్నం ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఉచిత శిక్షణ వివరాల కోసం మహబూబ్‌బాషా మొబైల్ నంబర్ 98663 31405కు సంప్రదించాలన్నారు. పాలిసెట్-2026 పరీక్షకు ఏప్రిల్ 4వ తేదీలోగా వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పాలిసెట్‌ఎపి.ఎపి.జిఓవి.ఇన్‌లోదరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25న ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 1గంటవరకు ఉంటుందన్నారు. పరీక్షలో120మార్కుల ప్రశ్నలుంటాయని ఇందులో గణితం-50, భౌతికశాస్త్రం-40, రసాయనశాస్త్రం-30 మార్కులకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయన్నారు. ఎస్.ఎస్.సి తత్సమానమైన పరీక్షకు హాజరైన, ఉత్తీర్ణులైన విద్యార్థులు పాలిసెట్-2026 ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ వివరించారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

**గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో సోమవారం స్వాతంత్ర సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి, భగత్‌సింగ్ బోస్ కమిటీ ఆధ్వర్యంలో సత్రమిట్ట వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో కోశాధికారి కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఐ కార్యదర్శి రామదాస్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజనప్రసాద్, నరసింహయ్య, షఫీ, మల్లికార్జున, రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, చరణ్, థామస్, పెన్షనర్ల సంఘం నాయకులు రామ్మోహన్, లక్ష్మినారాయణ, దేవదాస్, రామదాస్, మద్దిలేటి, ఓబులేసు, జెవివి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రంగన్న, శ్రీధర్‌గౌడ్, వెంకటరామిరెడ్డి, రంగనాథ్, రంగస్వామి, నిజాముద్దీన్, శ్రీకాంతరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పది గణిత పరీక్షకి 214 మంది విద్యార్థులు గైర్హాజరు..

**కొత్తచెరువు మార్చి 23 ప్రభాతవార్త**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం నిర్వహించిన గణితం పరీక్షకి 214 మంది విద్యార్థులు గైరహాజరయ్యార ని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు ఈ మేరకు జిల్లాలో 107 పరీక్ష కేంద్రాల్లో 21821 మంది విద్యార్థులు గణిత పరీక్ష రాయవలసి ఉండగా వారిలో21607 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు214 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరు నమోదు 99.02 శాతం నమోదు కావడం జరిగింది అలాగే ఓపెన్ టెన్త్ పరీక్షకు 5 పరీక్ష కేంద్రాల్లో 384 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా వారిలో 283 మంది విద్యార్థులు పరీక్ష కి హాజరయ్యారు 101 విద్యార్థులు పరీక్షకి గైరహాజరయ్యారు.

## విశ్రాంతి టెలిఫోన్ ఉద్యోగి అనారోగ్యంతో మృతి..

**కొత్తచెరువు మార్చి 23 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండల కేంద్రం కు చెందిన వెంకట్రాముడు బిఎస్ఎన్ఎల్ లో పనిచేసి పదవి విరమణ పొందారు అనంతరం ఆ విశ్రాంతి ఉద్యోగి దీర్ఘకాలికంగా నరాల సంబంధిత వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు గతంలో పదవీ విరమణ అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులుగా మంచి పేరు సంపాదించుకున్నారు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు ఆయన మృతి పట్ల పలువురు ఉద్యోగులు , తెదేపా జనసేన నాయకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## రైల్వే ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్" అవార్డ్స్.. డియర్ ఎం గుప్తా

**గుంతకల్ రైల్వే మార్చి 25 : ప్రభాత వార్త** : గుంతకల్ రైల్వే డివిజన్‌లో ముగ్గురు ఉద్యోగుల అంకితభావం, చురుకుదనం మరియు సకాలంలో స్పందించినందుకు గుర్తింపుగా వారికి "మ్యాన్ ఆఫ్ ది మంత్" అవార్డును గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజర్ గుప్తా అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు. ట్రాక్‌మ్యాన్ అస్మిత్ పట్టా విరగడాన్ని గుర్తించి, జరగబోయే ప్రమాదాన్ని నివారించారు. పాయింట్స్‌మ్యాన్ రమేష్ మీనా, ఒక కోచ్ చక్రంలో మంటలను గుర్తించి, వెంటనే రైలును ఆపించారు. ట్రాక్ సమీపంలో చెలరేగిన మంటల నుండి సిగ్నలింగ్ కేబుళ్లను మరియు విద్యుత్ పరికరాలను కాపాడటానికి టెక్నీషియన్/సిగ్నలింగ్ దాదా హయత్ వేగంగా స్పందించారు. వారి ఆదర్శప్రాయమైన అంకితభావాన్ని డి.ఆర్.ఎం. గుప్తా ప్రశంసించారు మరియు అటువంటి నిబద్ధత అత్యంత ప్రశంసనీయమని, ఉద్యోగులందరూ తమ రోజువారీ విధులలో దానిని కనబరచాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎస్టి చంద్రశేఖర్ మరియు డిఎస్టి విజయకుమార్ పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము


ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక శ్రీనివాస్ నగర్‌లో గల శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో శుక్రవారం 27వ తేదీ శ్రీరామనవమిని పునస్కరిం చుకుని శ్రీ సీతారాముల కళ్యాణం ఆహ్వాన పత్రికలు కమిటీ సభ్యులు శ్రీవారి సేవకులు, ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లా డుతూ.. గత 45 సంవత్సరాలుగా కీర్తిశేషులు ఆళ్లగడ్డ సుబ్బయ్య వంశపార పర్యంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉదయం నుండి సుప్రభాత సేవ మొదలుకొని గణపతి పూజ నవగ్రహ పూజ 1000 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణోత్సవం కార్యక్రమం ప్రారంభమై అభిజిత్ లగ్నంలో శ్రీరా ముడికి పట్టాభిషేకం అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంప్రసాద్, రామ్మూర్తి, రామచంద్ర, మురళి, మహేంద్ర అలాగే శ్రీవారి సేవకులు అనిల్, ప్రసాద్, ముఖేష్, శ్రీనివాస్, ప్రకాష్, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

అనంతపురం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త :

అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామానికి చెందిన చెరుకూరి నాగభూషణ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడముతో ఆయన మృతి చెందిన విషయాన్ని స్థానిక మండల నాయకుల ద్వారా తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోమ వారం స్థానిక మండల నాయకులతో కలిసి ఆలమూరు గ్రామానికి వెళ్లిన మృతుడు చెరుకూరి నాగభూషణ కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడ వద్దండి మీకు వైసీపీ, తోపుదుర్తి కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, స్థానిక మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి


ప్రతిభ చాటిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

శ్రీ చైతన్య విద్యా సంస్థలకు సంబంధించి డాక్టర్ బిఎస్ రావు మెమోరి యల్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ విజయవాడలోని గోశాలలో మార్చి22, 23వ తేదీలలో ఘనంగా జరిగిందని, ఇందులో అనంతపురం జోనుకు చెందినటు వంటి విద్యార్థులు కోకో సీనియర్ బాలుర విభాగంలో ట్రోఫీని కైవసం చేసుకున్నారని, అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రస్థాయి పోటీలలో మన ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన టువంటి విద్యార్థులు సీనియర్ కోకో విభాగంలో ట్రోఫీని కైవసం చేసుకు న్నారని అన్నారు. ఈ విజయం అందించిన ఉత్సాహంతో భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందినటువం టి విద్యార్థులు విజయకేతనం ఎగిరివేయాలని తద్వారా జిల్లా కీర్తిని జాతీ యస్థాయిలో ఉన్నత స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ప్రిన్సిపల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉనికి కోసం విమర్శలు వద్దు ఉద్యోగుల పక్షాన నిలబడి మాట్లాడండి

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌పై, ప్రభుత్వంపై జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లెపల్లి మధు సూదనరాజు చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథా లయ సంస్థ ఉద్యోగుల సంఘం (31/17) తీవ్రంగా ఖండిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జే నాయక్, ఉమ్మడి అనంతపురం జిల్లా కె.జయరాంలు పేర్కొన్నారు. సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో జిల్లా అధ్యక్షుడు కె.జయరాం, ప్రధాన కార్యదర్శి బొజ్జేనాయక్ తమ నిరసనను వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే మా రాష్ట్ర సంఘం నాయకులు తగిన ప్రణాళికలతో సమాలోచనలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల పక్షాన నిలబడి పోరాడతామని వారు స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, తోటి ఉద్యోగుల ప్రయోజనాలను పక్కన పెట్టి ఇలాంటి ప్రకటనలు విడుదల చేసేముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని జయరాం, బొజ్జే నాయక్ హితవు పలికారు.

## పదో తరగతి పరీక్షలకు 360 మంది గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

పదవ తరగతి రెగ్యులర్ పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన పరీక్షలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. గణిత శాస్త్రం పరీక్షకు జిల్లాలో 143 సెంటర్స్‌లలో రెగ్యులర్, ప్రైవేట్ అభ్యర్థులు 32,404 మందికిగాను 32,044 మంది హాజరు అయ్యారు. అందులో 360 మంది గైర్హాజరు అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు, ఏసి వెంకటేశులు తెలిపారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ అరికట్టడానికి 10 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 65 సెంటర్లను, జిల్లా విద్యాశాఖాధికారి 2 సెంటర్స్, జిల్లా అబ్జర్వర్ 5 పరీక్షా కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ 6 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా మొత్తం యందు 78 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా లో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయన్నారు. అలాగే ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షల్లో భాగంగా సోమవారము జరిగిన పరీక్షకు 880 మంది విద్యార్థులకు గాను 707 మంది హాజరై, మిగిలిన 173 మంది గైరహాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## భగత్ సింగ్ జీవితం ఆదర్శనీయం
### - శ్రీ కళా పీఠం వ్యవస్థాపకులు ఉమాదేవి


భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం మార్చి 23 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని శ్రీ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు ఉమాదేవి అన్నారు భగత్ సింగ్ 95 వర్ధంతిని పురస్కరించుకొని గుత్తి రోడ్డులో ఉన్న వెంకోబా మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశం కోసం స్వాతంత్ర కోసం పోరాడి ఉరికంబాన్ని ఎక్కిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు విద్యార్థులకు భగత్ సింగ్ బయోపిక్ ను ప్రదర్శిం పజేశారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ఉత్సాహపరిచారు

## ప్రజాప్రయోజనాల కోసం ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలి
### - సిఐ శివశంకర్‌నాయక్ - కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభం

పామిడి, మార్చి 23 ప్రభాతవార్త

ప్రజా ప్రయోజనాల కోసం ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుందని సిఐ శివశంకర్‌నాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన చలివేంద్రాన్ని సిఐ శివశంకర్‌నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం భానుడి తాపానికి తాళలేక త్రాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దాహార్తిని తీర్చటానికి లయన్స్‌క్లబ్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చటం మహాపుణ్యకార్యం అంటూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్య ంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ వడదెబ్బ తగకుండా జాగ్రత్తలను తెలియజేస్తూ నివారణ చర్యలను వివరించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రఘువీర్‌రావ్, ప్రధాన కా ర్యదర్శి పత్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ ముం౯లీకృష్ణ, డాక్టర్ శాంతి ప్రియ, డైరెక్టర్లు జయరాం, షేక్షా వలి, పత్రా నరేష్, పురుషోత్తం, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



.చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిఐ శివశంకర్‌నాయక్

## ఎస్సీ ఎస్టీ నియోజకవర్గం సదస్సును జయప్రదం చేయండి


సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం మార్చి 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఏఆర్ పంక్షన్‌హాల్ నందు ఈ నెల 30న జరిగే ఎస్సీ ఎస్టీ నియోజకవర్గం సదస్సును జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ ఇంచార్జి చామలూరు రాజగోపాల్ పిలుపునిచ్చారు.ఈ సందర్బంగా సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని వైసీపీ నియోజకవర్గం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగ వారు విలేకర్లతో మాట్లడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పై దాడులు జరుగు తూనే ఉన్నాయి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నియోజక వర్గంలో దళితుల పై దాడులు జరిగితే వాటిని ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లి గ్రామంలో మైనరు దళిత బాలిక పై సామూహిక హత్యాచారంచేసి కొన్ని నెలల తరువాత ఆ మైనరు బాలిక ఒక బిడ్డకు జన్మనిచ్చాన విషయం కూటమి నాయకులకు తెలియదా ఏ ఒక్క నాయకుడైయినా ఆ కుటుంబాన్ని పరామర్శించార, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక చోట్ల దాడులు జరుగూతేనే ఉన్నాయి, దాడులను అరికట్టడానికి వైసీపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు,నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్సీ ఎస్టీ నియోజకవర్గం సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులతోపాటు నియోజ కవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎస్సీ సెల్ జిల్లా కార్య దర్శి రామాంజినేయులు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆంజినేయు లు, మండల అధ్యక్షులు ప్రభుదాస్,నారాయణస్వామి,కెకె అగ్రహారం మాజీ సర్పంచు నారాయణ,ఆది, దసరాబుల్లోడు, ఆంజనేయులు, నాగేష్,నాగేంద్ర, నాగరాజు,తదితిరులు పాల్గొన్నారు.

## సబ్జెక్టుల వారిగా సీనియారిటీ జాబితా విడుదల చేయకుండానే అభ్యంతరాల స్వీకరణనా..? అదెలా సాధ్యం - ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ


వినతిపత్రం అందజేస్తున్న ఎపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

సబ్జెక్టుల వారిగా సీనియారిటీ జాబితా డీఈవో సైట్‌లో పెట్టకుండానే అభ్యంతరాలు స్వీకరించడం తుదిగడువు ఈనెల 24 తో ముగుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి మార్చి 16న సర్క్యులర్ విడుదల చేశారు. ఇప్పటివరకు అసలు సబ్జెక్టు వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేయకపోతే అభ్యంతరాలు ఏవిధంగా సమర్పిస్తారని ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ నేతలు ప్రశ్నించారు. మొదట సీనియారిటీ జాబితా విడుదల చేసి ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరణ చేపట్టాలని ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా విద్యాశాఖ ఏ.డి1 మున్నీర్ ఖాన్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి రఫీ, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, బహేశ్వర, జిల్లా నాయకులు వెంక నాయక్, సూర్యనారాయణ, విజయ్ కుమార్, నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల యొక్క త్యాగాలను స్మరించుకోవాల్కి
### - మై భారత్ ఆధ్వర్యంలో షాహిదీ దివాస్ పాదయాత్ర



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ అనంతపురం, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల, ఎన్ ఎస్.ఎస్ ఆధ్వర్యంలో షాహిదీ దివాస్‌ను పురస్కరించుకొని మై భారత్ మై రెస్పాన్సిబిలిటీ అనే నినాదంతో ఎస్ఎస్‌బి ఎన్ నుంచి పాదయాత్ర ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మై భారత్ ప్రోగ్రాం సూపర్వైజర్ జి.శ్రీనివాసులు, మై భారత్ ప్రభుత్వ ప్రతినిధి బిసాతి భరత్, ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల కార్యదర్శి డా.నిర్మలమ్మ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.బాబా పకృద్దీన్, కె.భార్గవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు పాల్గొని షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల యొక్క చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మర్చి 23 వ తేదిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను బ్రిటిష్ వాళ్ళు నిర్దాక్షిణ్యంగా ఉరితీసినా వారి ముఖం నుంచి చిక్కటి చిరునవ్వు తో ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదిస్తూ. ఉరికొయ్యల పై వేలాడారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సభ్యులు సూర్య, లక్ష్మీపతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## దయ్యాలకుంటపల్లి సర్పంచ్ అవినీతి పై విచారణచేయండి


ఎంపిడివోకు సర్పంచ్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదుచేస్తున్న టిడిపి నాయకుడు పెద్దప్ప

బుక్కరాయసముద్రం, మార్చి 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామ సర్పంచ్ అవినీతి పై విచారణ చేయాలని సోమవారం ఎంపీడివో సాల్మన్‌రాజుకు టిడిపి నాయకుడు పెద్దప్ప ఫిర్యాదుచేశారు.ఈ సందర్బంగా పెద్దప్ప మాట్లడుతూ గ్రామ సర్పంచ్ వారి సమీప బందువుల పేరుతో పంచాయితీ నిధులు డ్రా చేసి అవినీతికి పాల్పడ్డాడు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో గ్రామ పంచాయితీ అభివృద్ది పనులకోసం నిధులు విడుదల చేసిందన్నారు. ఆ నిధులను వారి సమీప బందువు స్థానికంగా లేకున్నా వారి ఖాతాకు బదిలీ చేశారు.గ్రామంలో తాగునీటికోసం పైపులైన్ వేయకుండానే వేసినట్లు డ్రైనేజులు మరమత్తుచేసినట్లు ప్రభుత్వ సొమ్మును దుర్వినీయోగం చేశారు.వాటితోపాటు స్వచ్ఛభారత్ షెడ్డ్ గత టిడిపి ప్రభుత్వంలో మేము నిర్మిస్తే దాన్ని వారే నిర్మించినట్లు బిల్లులు చేసుకున్నారు.ఈ రెండు సంవత్సరాల్లోనే దాదాపు 15 లక్షలకు పైగా వారి అకౌంట్లకు తరలించారు.ఈ అక్రమాల పై విచారణ చేసి సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని ఎంపిడివోను కోరారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ


భూమి పూజ నిర్వహించిన మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు

నల్లచెరువు మార్చి 23 ప్రభాతవార్త ,

మండలం లోని బస్టాండ్ కూడలి మూడు రోడ్లు గల ఆవరణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లు టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు, మాజీ ఎంపీపీ మహబూబ్, సర్పంచ్ పంచరత్నమ్మ కార్యక్రమానికి విచ్చేసి నూతన విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో ఎన్నో సంవత్సరాల కల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రేఖలు నూతన విగ్రహానికి అన్ని విధాలా సహకరిస్తారని. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, సూరి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వర్ల భరత్ కుమార్, నాగబయప్ప, తిరుపాల్, అంజనప్ప, రమణ, ,ఆంజనేయులు, ఈవి రమణ, రామాంజులు, తిమ్మ య్య, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ నిర్వాహకుడీ పై పోలీసు కేసు నమోదు కు ఆదేశాలు జారీ చేసిన ఏడీఏ

అనంతపురం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త:

గతంలో కూడేరు మండలం కమ్మూరుకు చెందిన రైతు అనంతపురం నగ రంలోని ఖజానా జ్యువెలరీ దగ్గర ఉన్న శ్రీసాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ పై ఫిర్యాదు మేరకు ఆ ఏజెన్సీ ఎరువు ల లైసెన్సు రద్దు చేశడముతో పాటు శ్రీసాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ నిర్వాహకుడు పై పోలీసు కేసు నమోదు చేయా లని ఏడీఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ మండల వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు.శ్రీసాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ మద్దతు దారులు ఫిర్యాదు చేసిన రైతు తో ఏడిఏ పై ఫిర్యాదు తెల్లకాగితం పై వ్రాసి ఇవ్వాలని సంప్రదించారు.

## విశేష అలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు


బుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, మార్చి 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు ఎం.యోగానంద కుమార్‌శర్మ, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## III పిటిషన్లకు పరిష్కారం చూపండి - ఎస్పీ జగదీష్


పిటిషనర్ల సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైమ్, మార్చి 23 ప్రభాతవార్త

జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన 111పిటిషన్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ పోలీస్ అధికారులకు సూచించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ముఖ్య ంగా భూవివాదాలు, కుటుంబ కలహాలు, సైబర్ క్రైమ్, తదితర ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరి ంచేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశా రు. పిటిషనర్లు, వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## సివిల్ పోలీసులకు ఫైరింగ్ శిక్షణ


పోలీసులకు ఫైరింగ్ లో తర్ఫీదు ఇస్తున్న అధికారులు

అనంతపురం క్రైమ్ మార్చి 23 ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కీలకమైన ఫైరింగ్ శిక్షణ సివిల్ పోలీ సులకు సోమవారం పోలీసు అధికారులు నిర్వహించారు. నగర శివారు ప్రాం తంలోని ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ సమీపాన మన్నీల రేంజ్ లో కానిసేటుబుల్ నుండి ఏఎస్సై ల వరకు పాల్గొని సాధన చేశారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షణలో అనంతపురం అర్బన్, రూరల్, ఇతర విభాగాలకు సంబంధించిన పోలీసు సిబ్బందికి 410 మస్కెట్, 9 ఎం.ఎం ఫిస్టల్ తో తర్ఫీదు ఇచ్చారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందే హాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐ బాబ్జాన్ పాల్గొన్నారు.

## కల్లూరులో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నిల్వ - విజిలెన్స్ దాడులు


అక్రం హాజీ ఇంటిలో భారీగా గ్యాస్ సిలిండర్లు గుర్తించిన అధికారులు


తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది

గార్లదిన్నె, మార్చి 23,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు అక్రం హాజీ ఇంటిపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.ఈ సం దర్భంగా ఇంట్లో పెద్ద ఎత్తున గ్యాస్ సిలిండర్లు అనుమతి లేకుండా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. వెంటనే అధికారులు వాటిని స్వాధీనం చేసుకొని సంబంధిత యజమానిపై చర్యలు చేపట్టారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, భద్రతా నిబంధనలు పాటించకుండా గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచడం ప్ర మాదకరమని, ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## గొర్రెలను దొంగలించారని చెప్పినందుకు వ్యక్తి పై దాడి


గాయ పడిన సూర్య నారాయణ

బుక్కరాయసముద్రం, మార్చి 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బి. సూర్యనారాయణ తండ్రి రాముడు గొర్రెలు కాసుకుంటూ జీవనం గడిపేవారు. అదేగ్రామానికి చెందిన గొల్లపల్లి వెంకట రమణ, చిన్నప్ప గొర్లను దొంగలించడానికి రాత్రి సమయం లో గొర్రెల మందలోకి రావడంతో వారిని గమనించిన సూర్యనారాయణ గతంలో కూడ మీరే 10 గొర్రెలను దొంగతనం చేశారని వాదించడంతో దొంగతనానికి వచ్చిన వారు అక్కడనుండి వెళ్లిపోయారు అదేవిషయాన్ని గ్రామంలో గొర్రెల మందలోకి దొంగతనానికి వచ్చారని గ్రామంలో చెప్పడంతో అందరికి చెప్పుతవాని సూర్యనారాయణ గొర్రెలు మేపుకుంటున్న సమయంలో అతని పై ఇనుప రాడ్‌తో దాడిచేశారు.ఇతర గొర్రెల కాపార్లు గమనించి బందువులకు సమాచారం అందించడంతో గాయపడిన వారిని అనంతపురం సర్వజన ఆసుపత్రికి రలించారు అక్కడ వైద్యులు పరీక్షించగా కాలు విరిగినదని తెలిపారు.పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.


**ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా మా కక్షదారుడు అయిన కోట ఆదినారాయణ తండ్రి లేట్ కె.శ్రీరాములు, డోర్ నం.4-40, సంత మార్కెట్, మడకశిర టౌన్ & మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, సదరి ఇదే గ్రామములో ఉండు యస్. జహినుద్దిన్ చందన్ తండ్రి షేక్ ఫక్రుద్దిన్, డోర్ నం.7/135, ఆరేపేట, మడకశిర టౌన్ మండలం, శ్రీసత్యసాయి జిల్లా, అను అతనితో ఈ క్రింద కనపరచిన షెడ్యూల్ దాఖల ఆస్థిని విక్రయం పొందుటకు గాను అగ్రిమెంటు చేసుకొన్నారు. సదరు అగ్రిమెంటు కాలవ్యవధి లోపల సదరు వ్యక్తి సదరు ఆస్థిని రిజిష్టర్ చేసి ఇవ్వనందున మా కక్షదారుడు హిందూపురం అడిషనల్ జిల్లా అదనపు కోర్టు యందు దావా చేసి O.S.No.41/2024 dt.28-03-2025 డిక్రీ పొందినారు. ప్రస్తుతం అమలు జారి పిటిషన్ పెండింగులో ఉన్నది. కావున ఎవ్వరేని ఈ క్రింది కనబరిచ షెడ్యుల్ దాఖల ఆస్థిని క్రయ విక్రయములు చేసినను లేదా తనకా వంటివి చేసినను అది చెల్లదనియు మా కక్షిదారునికి సంబంధం ఉండవనియు, ఇందుమూలంగా తెలియ చేయడం అయినది, మరియు ఎవ్వరేని క్రయ విక్రయములు చేసిన తనకా వంటి చేసిన అందులకు చేసి వారు బాధ్యులు అగుదురు అనియు అట్టి వారి పై మా కక్షిదారుడు తగు చర్యలు తీసుకొనును మరియు అందులకు కష్ట నష్టములకు క్రయ విక్రయము చేసినవారు అందుకు బాధ్యులు అగుదురని ఇందు మూలంగా తెలియ జేయడం అయినది.

**షెడ్యూలు**

బాబు సర్వేనం.విస్థీర్ణం
స.ఖు 443-3A2 ఎ0-31 సెంట్లు
స.ఖు 443-2B ఎ0-74 సెంట్లు
**మొత్తం వెరసి. ఎ105 సెంట్లు పైకి, 0.33 సెంట్లు ఇందులో 0.12.36 సెంట్లు**

**కొలతలు:** తూర్పు, పడమర : ఉత్తర దిశ 84 అడుగులు, దక్షణ దిశ 78 అడుగులు. ఉత్తర, దక్షిణం: తూర్పు దిశ66 అడుగులు. పడమర దిశ 67 అడుగులు

**ఇందుకు చెక్కుబంది:** తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: మధుగిరి పావగడ రోడ్డు, ఉత్తరం : ఇదే బిల్డింగులో జహినుద్దీన్ చందన్ మిగిలిన రూములు, దక్షణం: 30 అడుగుల రోడ్డు. ఈ మధ్యగల బయలు జాగాలో కట్టబడిన బిల్డింగు నందు (12x36) కొలతలుగల పది రూములు పూరా. అసెస్మెంట్ నెం. 1154200645 మరియు సదరు బిల్డింగు నందు కట్టబడిన నీటి సంపు నందు సగ భాగము సంపు నందు మరియు నీటి నందు హక్కు కలదు, కరెంటు సర్వీసు నం. 7323467008141, 8102, 8103, 8200 (మొత్తం నాలుగు కరెంటు సర్వీసు నంబర్లు) మరియు సదరు బిల్డింగుకు గల మెట్ల నందు సగభాగపు హక్కు సహా.

ఇట్లు
**జి.ఆర్.సిద్ధగంగప్ప**
అడ్వొకేట్, హిందూపురం.

**RAYADURG MUNICIPALITY**
**"e" PROCUREMENT NOTICE**

**Tender Notice No. 145/234/2025/E1 to 166/234/2025/E1, Date : 24.03.2026**

| | |
|---|---|
| Name of the Scheme | 15th Finance Commission Grant, BPS-LRS Funds & General Funds |
| No. of Works<br>Total Estimated Amount | 22 Nos<br>65.82 Lakhs |
| Bid Document Download Starting Date | 24-03-2026 @11.00 A.M |
| Name and Address of the Concerned Officer | Municipal Commissioner, Rayadurg Municipality, Cell: 9849905858 |

Further details can be seen @ e-Procurement market place at *tender.apeprocurement.gov.in*

**Sd/- Commissioner, Rayadurg Municipality**

## వైభవంగా మహర్షి వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ



వాల్మీకి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ, వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి



పూర్ణ హోమం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, వాల్మీకి సంఘం అధ్యక్షులు

గుమ్మఘట్టమార్చి 23 ప్రభాతవార్త
రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులతో కలిసి రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మహర్షి వాల్మీకి విగ్ర హావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం గుమ్మఘట్ట మండలం కే.పి.దొడ్డి గ్రామంలో నూతనంగ ప్రతిష్టించిన మహర్షి వాల్మీకి విగ్రహం ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ కుటుంబ సభ్యులు, ఆ మండల వాల్మీకి సామాజిక వర్గం సోదరులతో కలిసి కమిటీ ఆహ్వానం మేరకు ఆ సేవా సమితి సభ్యులతో కలిసి మహర్షి వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు సెట్టెప్ప నాగరాజు ఇతర కమిటీ సభ్యుల పిలుపుమేరకు ఆయన మహర్షి వాల్మీకి విగ్రహా విష్కరణ కార్యక్రమంలో భాగంగా పూర్ణ హోమం, మహర్షి వాల్మీకి విగ్రహం కు పూజలు చేసే కార్యక్రమం కు ఎమ్మెల్యే కాలవతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ద్వారా భార్యాభర్తలు, అన్నదమ్ములు, సాటి మను షుల మధ్య ఉండాల్సిన బంధాలు, బాంధవ్యాలు, ఆప్యాయతలు సమా జానికి చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. మహానుభావుడు మహర్షి వాల్మీకి మానవుడైనప్పటికీ దేవుడుగా కొలవబడుతున్నాడని, రామాయణం సంస్కృతికి, సాహిత్యానికి నిదర్శనమని, సమాజంలోని అన్ని సామాజిక వర్గాల వారికి ఆదర్శమని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు.
అంతేకా కుండా తన రామాయణ రచనలో నాడు రాముడు పాలించిన రాజ్య పా లన, రాజనీతి లాంటి విధి విధానాలను సమాజానికి తెలియపరచిన మహో న్నతమైన వ్యక్తిని ఆయన తెలిపారు. ఈ విషయాలన్నీ సమాజానికి అంది ంచిన మహర్షి వాల్మీకి కుల, మతాలకు అతీతంగా మానవులంతా సమా నమని అప్పటికే తెలిపారని నేడు మనం వాటిని పాటించాల్సిన ధర్మం ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర, మాజీ కన్వీనర్ గిరి మల్లప్ప, ఎంపిపి భవాని, కెపి దొడ్డి నాగరాజు, వీరాపురం నాగరాజు, బేలోడుసంజీవ, వాల్మీకి సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, గుండ మేస్త్రి మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ పార్కును పీపీపీ మోడల్లో అభివృద్ధి చేస్తాం
### రూ.2.62కోట్లతో శిల్పారామం వద్ద సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం రూరల్, మార్చి 23 ప్రభాతవార్త :
అనంతపురం నేషనల్ పార్కును పీపీపీ మోడల్లో అభివృద్ధి చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగర శివారులోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నేషనల్ పార్కులో 2కోట్ల 62 లక్షలతో సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శిల్పారామం క్యాలెండర్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. పనులు ప్రారం భించిన అనంతరం ఆయన పార్కు మొత్తం తిరుగుతూ అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించాలన్న దానిపై ఆరా తీశారు. 201419వరకు ఈ పార్కు నగర ప్రజలకు మంచి ఆహ్లాదాన్ని పంచిందన్నారు. సుమారు 76ఎకరాల విస్తీర్ణంలో అన్ని వసతులు, ఆట వస్తువులతో ఈ పార్కు అద్భుతంగా ఉండేదన్నారు. ఏ పండుగ వచ్చినా వేలాది మంది వచ్చి ఇక్కడ పిక్నిక్ స్పాట్ లా గడిపేవా రన్నారు. కానీ ఐదేళ్ల వైసీపీలో ఈ పార్కును సర్వనాశనం చేశారన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ పరికరాలను సైతం లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చాక... ఇక్కడ పార్కుకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. 10కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేశామని.. జిల్లా కలెక్టర్ సహకారంతో తొలి విడుదలతో 2కోట్ల 62లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశామన్నారు. 15లక్షలతో టాయిలెట్స్ నిర్మాణం కూడా చేస్తున్నామ న్నారు. కొందరి భాగస్వామ్యంతో పీపీపీ మోడల్లో వాటర్ థీమ్ కూడా ఏర్పా టు చేస్తామన్నారు. మూడు నెలల్లో ఈ పార్కులో మార్పు చూపిస్తామ న్నా రు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహ కారంతో ఈ 20నెలల్లోనే కోట్లాది రూపా యలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ది వాకర్, సర్పంచ్ ఆశాబి, ఎంపీటీసీలు, పంచాయ తీ అభివృద్ధి అధికారి రాఘవేం ద్రరావు, శిల్పారామం సెక్రటరీ శివ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు డిష్ నాగరాజు, లింగమయ్య స్వామి, డాక్టర్ హరి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



మహిళా రైతుకు ఎమ్మెల్యే కరపత్రం అందజేసిన దృశ్యం

గుత్తి, మార్చి 23 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు 20 వేల రూపాయలు ఆర్థికంగా చేయూత ఇస్తోందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. మండలంలోని అబ్బేదొడ్డి గ్రామంలో సోమవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటా తిరిగి అన్నదాత సుఖీభవ నిధులు అందాయా, లేదా అని తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అండగా నిలిచేది కేవలం కూటమి ప్రభుత్వ మాత్రమేనని పేర్కొన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. రైతులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కారం చేసుకోవాలని సూచిం చారు. ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన సూచి ంచారు. 90 శాతంతో డ్రిప్పులు అందిస్తున్నామని, రాయితీపై వ్యవసాయ పరికరా లను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.కె చౌదరి, ఏడిఏ వెంకటరాముడు, ఏఓ ముస్తాక్అహ్మద్, మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ

రాయదుర్గం మార్చి 23 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే కోసమే పనిచేస్తుందని వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళుతుందని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు సోమవారం రాయదుర్గం మండల పరిధిలోని జంజరాం పల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ పథకం మూడో విడత కింద లబ్ధి పొందిన రైతుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే మాట్లాడారు ముందు ముందు మరిన్ని సంక్షేమ పథకాలు రైతులు పందులు ఉన్నాయని పంటలు సాగుకు అన్న అవసరమైన పనిముట్లు డ్రిప్ పరికరాలు 90 శాతం సబ్జెక్టుతో అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## కదిరిలో స్నపన తిరుమంజనం ఉత్సవంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



శ్రీమత్ ఖాదిరి లక్ష్మినరసింహస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కదిరి, మార్చి 23 ప్రభాతవార్త
ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల పైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎల్లప్పుడు ఉండాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకాంక్షిం చారు. శ్రీ ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్ల కొనసాగాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరుకున్నారు. అంతకు ముందు శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి వారి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగా స్నపన తిరుమంజనం ఉత్సవం (16 రోజుల పండుగ ) సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయ కులు, జాతీ య కౌన్సిల్ సభ్యులు ఏర్పాటుచేసిన ,స్నపన తిరుమంజన ఉత్సవ ఉభయ దారులు విష్ణు వర్ధన్ రెడ్డి" ఆత్మీయ ఆహ్వానం మేరకు సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఎమ్మెల్యేతో పాటు నియోజవర్గ కూటమి పార్టీల నాయ కులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామి వారి ఆలయంలో సోమ వారం నిర్వహించిన స్నపన తిరుమంజనం ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆలయ పూజారులచే తీర్థ ప్రసాదాలు అందు కున్నారు. అనంతరం ఆ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామిని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దర్శించుకొన్నారు. ఆలయ పూజారులు వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఉపాధి పనులకు ఎక్కువ మంది కూలీలకు అవగాహన కల్పించాలి
### - వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 23 ప్రభాతవార్త
ఎన్ఆర్ఈజిపి కింద ఉపాధి పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక , ఎన్ఆర్ ఈజిపి, పట్టాదారు పాసుపుస్తకాలు, ఏపిఎంఐపి, హౌసింగ్, బ్యాంకు లింకేజీ, పదవ తరగతి పరీక్షలు, పీఎం సూర్య ఘర్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి పనులకు ప్రస్తుతం ప్రతిరోజు 19,285 మంది వస్తున్నారని, ఎక్కువ మంది కూలీలు పనులకు వచ్చేలా మొబులైజేషన్ మరింత పెంచా లన్నారు. వ్యక్తిగత పనులు కాకుండా కమ్యూనిటీ పనులను మొదలుపెట్టాలన్నారు. ఎంపీడీవోలు ఫీల్డ్ విజిట్స్ పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఉపాధి కింద చేపట్టిన రోడ్డు, మట్టి పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని, పూర్తి చేసిన పనులకు బిల్లులు అప్లోడ్ చేయించాలని, పనులు పూర్తయిన వాటికి బిల్లు అప్లోడ్ చేయకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. చేయగలిగిన పనులను పూర్తి చేయాలని, లేదంటే అవి రద్దు చేయించాలని ఆదేశించారు. ఫారంపాండ్ పనులలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. పీఎం సూర్య ఘర్ కింద విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు రూఫ్ టాప్ సోలార్ ఇన్స్టాలేషన్, సింక్రనైజేషన్ చేసుకునేలా చూడాలని, పెండింగ్ ఉన్న తనిఖీలను చేపట్టాలని ఆదేశించారు. పి4 కార్యక్రమాన్ని ప్రారంభించి ఈనెలాఖరుకు ఏడాది అవుతుండగా, జిల్లా, నియోజకవర్గస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హౌసింగ్ పరిధిలో ఈనెల 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 2.5 లక్షల ఇళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రారంభిం చనుండగా, జిల్లాకు సంబంధించి 8,847 ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యం విధించగా, పూర్తిస్థాయిలో ఇళ్లను పూర్తిచేసి, మండల, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనాలని, అందుకనుగు ణంగా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్డిఏ పరిధిలో స్త్రీనిధి రుణాలను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉండడానికి వీలు లేదని, బ్యాంకు లింకేజీ కూడా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన మోడల్ ప్రైమరీ స్కూల్ లలో 60 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉండరాదని, ఆ సంఖ్య దాటి విద్యార్థులు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కెఆర్ఆర్సి ఎస్డిసి అఖిల, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జడ్పి సీఈఓ శివశంకర్, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, పిజిఆర్ఎస్ డిటి జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## కష్ట సమయంలో ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, మార్చి 23 ప్రభాతవార్త
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నియోజకవర్గ పరిధిలోని 75 మంది లబ్ధిదా రులకు రూ.61,77,466 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారునితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ అర్హు లైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అవసరమైన కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కష్టసమ యంలో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అలాగే భవిష్య త్తులో కూడా ఇలాంటి సహాయ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగి స్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు భోజనం ఏర్పాటు చేసి, వారికి మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ





మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మార్చి 23 ప్రభాతవార్త:
రాజకీయాల్లో నైతిక విలువలు క్షీణిస్తున్న ఈ కాలంలో వచ్చే తరానికి ఆదర్శవంత మైన జీవితాన్ని గడిపి చూపించిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరని సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామంలో దివంగత మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దాయన భార్య లక్ష్మీదేవి, కుమారులు మారుతి చౌదరి, ఉదయభాస్కర్ చౌదరి, వీరేశ్ తదితర కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కళ్యా ణదుర్గం నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు హనుమంతరాయ చౌదరి అన్నారు. తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో తనతో కలిసి అనేక ప్రజా పోరా టాలు నిర్వహించారని గుర్తుచేశా రు. నైతిక విలువలకు కట్టుబడి చివరి వరకు విలువలతో జీవించిన నాయకుడిగా ఆయన నిలిచిపోయారని తెలిపా రు. రైతు మనస్తత్వంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన హను మంతరాయ చౌదరి పదేళ్లపాటు టిడిపి జిల్లా అధ్యక్షుడిగా సేవలందించారని, ఆయన సేవలను గుర్తించిన చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించారని చెప్పారు. ఈ ప్రాంతంలో అందరివాడిగా జీవిం చిన హనుమ ంతరాయ చౌదరి జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు, సెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరా యుడు, కళ్యాణదుర్గం మండల కార్యదర్శి ఆంజనేయులు, సహా య కార్యదర్శి శ్రీనివాస్ నాయ క్, మాజీ జెడ్పిటిసి సభ్యులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలి
### - కలెక్టర్, జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురము కలెక్టరేట్, మార్చి 23 ప్రభాతవార్త
జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ అవసరమైన చేతివృత్తులు, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. కుందుర్పి కోటకు సంబంధించి మెట్ల నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఇందుకు ఆర్కియాలజీ శాఖ అధికారులు డ్వామా అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు.
గుత్తి కోటకు సంబం ధించి నడక మెట్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతి ఇవ్వ డం జరిగిందని, మెట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ అం శాన్ని అజెండాలో పొందుపరచాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని దేవాల యాల్లో, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో చరిత్రాత్మక ప్రదేశాలు, స్థలాలను ఆర్కి యాలజీ అధికారులు గుర్తించడం జరగగా, ఆయా ప్రాంతా ల్లో నగర పాలక సంస్థ అధికా రులతో కలిసి చరిత్ర తెలిపే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదే శించా రు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కల అవకా శాలు ఉన్నాయని, దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతసాగరం చెరువులో బోటింగ్ సౌకర్యం త్వరగా మొదలు పెట్టాలని, ఇందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా పర్యాటక అధికారి జయకు మార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, ఆర్కి యాలజీ ఏడి స్వామి నాయక్, నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, మెప్మా పిడి విశ్వ జ్యోతి, కమిటీ సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



మారుతికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.

గార్లదిన్నె, మార్చి 23, ప్రభాతవార్త :
సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో నివాసముంటున్న మారుతి అనే వ్యక్తి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆయనకు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద 1,16,158 రూపాయల చెక్కును మంజూరు చేశారు. ఈ చెక్కును తెలుగుదేశం పార్టీ సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని తెలిపారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం
### - డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నేతలు



భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
స్థానిక నగరంలోని టవర్ క్లాక్, వేణుగోపాల్ నగర్ దగ్గర భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్, మత్తు పదార్థాలు లేని సమాజం నిర్మించాలని కోరుతూ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమెల గిరి, మాజీ డివైఎఫ్ఐ నాయకులు వెంకటనారాయణ మాట్లాడుతూ.. భగత్సింగ్ అనేటి యువతకు విద్యార్థులకు స్ఫూర్తి అని అన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం 23 ఏళ్ల ప్రాయంలోనే ప్రాణత్యాగం చేసి నాటి యువతలో స్వాతంత్ర కాంక్షను నింపారన్నారు. ఈరోజు భగత్ సింగ్ వర్ధంతి కాకుండా భగత్ సింగ్ సహచరులు సుక్కు దేవ్, రాజ్ గురు వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తామన్నారు. ముందుగా ముగ్గురిని ఉరి తీసే తేదీగా కోర్టు మార్చి 24 ను నిర్ణయించినప్పటికీ పరిస్థితులు క్షీణిస్తాయని బ్రిటిష్ ప్రభుత్వం భయపడి ఒక రోజు ముందే భగత్ సింగ్, రాజ్గురు, మరియు సుఖ్దేవ్లను 1931 మార్చి 23న సాయంత్రం 7:30 గంటలకు ఉరితీశారు. వీరి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు. 1928లో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా జరిగిన నిరసన సందర్భంగా బ్రిటిష్ సైన్యం జరిపిన లాఠీచార్జ్లో లాలా లాజ్పత్ రాయ్కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ గాయాలు అతని మరణానికి దారితీశాయి. దీనికి ప్రతీకారం తీర్చుకోవడానికి హిందూస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ విప్లవకారులు స్కాట్ సాండర్స్ అనే ఆంగ్ల అధికారిని కాల్చి చంపారు. 1929 ఏప్రిల్ 8న భగత్ సింగ్. బటుకేశ్వర్ దత్.. బ్రిటిష్ ఇండి యా సెంట్రల్ అసెంబ్లీ వద్ద బాం బులను విసిరారు. బాంబు విసి రిన తరువాత పారి పోకుండా అక్కడే నిలబడి ఉండి పోలీసు లకు లొంగిపోయాడు. ఈ రెండు కేసులను విచారించిన బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్లకు ఉరిశిక్ష విధిం చింది. దేశం కోసం ప్రాణాన్ని సైతం తృణప్రాయంగా అర్పించినందుకు దాదా పు 95 సంవత్స రాలు గడిచినా కూడా వీరులను మర్చిపోలేదని అన్నారు. అయితే నేటి ప్రస్తుత సమాజంలో కూడా మతవిద్వేషాలను రెచ్చగొడుతూ విధ్వంసాలకు పాల్పడుతున్న మూకలను నేటి యువత భగత్ సింగ్ స్ఫూర్తితో తరిమే యాలని అన్నారు. అలాగే ప్రస్తుతం సామాజిక రుగ్మతగా డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలు ఉన్నాయన్నారు. ఈ మత్తు పదార్థాల వెనుక యువత నడవకుండా కట్టడి చేసే విధంగా ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయా లన్నారు. గంజాయి నిర్మూలనలే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పోరా డుతు ందన్నారు. దీనికి నిదర్శనం నెల్లూరు జిల్లాలో డ్రగ్స్ గంజాయి వ్యతి రేకంగా పోరాడి ప్రాణ త్యాగం చేసినటువంటి పెంచలయ్య లాంటి వీరులు ఉన్నారన్నారు. ఈ డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రస్తుత యువతకు విద్యా ర్థులు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐతో కలిసి స్వేచ్ఛమైన సమాజం నిర్మిదాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సిఐటియు నాయకులు ఆజాం, శీను, ఎర్రిస్వామి, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంపుకు చేరుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థులు




మైసూర్ విశ్వవిద్యాలయానికి చేరు కున్న ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 23 ప్రభాతవార్త
కేంద్ర, యువజన సర్వీసులు, క్రీడల శాఖ, రీజినల్ డెరెక్టరేట్ బెంగుళూరు సంయుక్తంగా మైసూరు విశ్వవిద్యాలయంలో 7 రోజుల పాటు నిర్వహిస్తున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ మార్చి 23 నుంచి 29 వరకు, ఆంధ్రరాష్ట్రం తరపున శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ వాలెంటర్ల బృందం ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ యం.విష్ణు ప్రియ ఆధ్వర్యంలో మైసూరు విశ్వవిద్యాలయంకి చేరుకున్నారు. ఈ క్యాంపులో దాదాపు దేశంలోని చాలా రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. ఎస్కేయూ టీం ఆంధ్రప్రదేశ్లోని సంస్కృతి సాంప్రదాయాలను ప్రాంతీయ కళలను నాటికలను బృందం నృత్యాలను అక్కడ ప్రదర్శిస్తారు. అంతేకాకుండా నాయ కత్వ లక్షణాలను నేర్చుకుంటారు. దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వాలంటీర్ల మధ్య జాతీయ ఐక్యత, సాంస్కృతిక సామాన్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం అని యన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆంధ్రప్రదేశ్ టీం ఇంచార్జి యం.విష్ణుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా మైసూర్ విశ్వవిద్యాలయం వాళ్లు ఆంధ్రప్రదేశ్ టీంకు హృదయపూర్వక స్వాగతలు పలికారు. ఈ కార్యక్రమాల్లో యం.దీపిక (ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల అనం తపురం), భవాని(కె ఎస్ యన్ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల, అనం తపురం), యన్.గౌతమి (యన్ఎస్ పిఎల్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల హిం దూపూర్), ఉషశ్రీ (ఎస్కె యూ నివర్సిటీ, అనంత పురం), ఈ. చందన (ఎస్.వి. డిగ్రీ కళా శాల అనంతపురం), వీరితో పాటు అబ్బాయిలు విద్యా ర్థినులు, రా హుల్(ప్రభుత్వం ఆర్ట్స్ కళాశాల అనంతపురం), వి.ఎస్ జయ రాం(కె టి ఎస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల, రాయదుర్గం), ఎస్. నరహరి (కె.హెచ్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ధర్మవరం), సాగర్(పి.ఎస్. ప్రభుత్వం డిగ్రీ కళాశాల పెనుకొ ండ), వి.శివ(ఎస్ ఎస్ జి ఎస్ డిగ్రీ కళాశాల, గుంతకల్లు) పాల్గొననున్నారు.